క్లుప్తంగా

పాలిసెట్ ఉచిత శిక్షణకు విశేష స్పందన

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి కేటీ రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం నుంచి ప్రారంభమైన పాలిసెట్ ఉచిత శిక్షణకు విశేష స్పందన లభిస్తోందని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి తెలిపారు. ఈ శిక్షణకు 130మంది విద్యార్థులు హాజరయ్యారని, వీరికి ఉచితంగా మెటీరియల్‌ను అందజేసినట్లు తెలిపారు. పాలిసెట్ డిప్లొమో కోర్సులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ఈ నెల 27వ తేదీన పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని, ఈ పరీక్షకు పది, తత్సమాన విద్యార్హత కలిగిన అభ్యర్థులు అర్హులని, ఆసక్తి ఉన్న వారు ఈ నెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఎస్వీజీపీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు



దైకిన్ సంస్థలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో ఎస్వీజీపీ ప్రిన్సిపల్, విభాగాధిపతులు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి కేటీ రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం శ్రీసిటీలోని దైకిన్ ఏసీ సంస్థ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ప్లేస్‌మెంట్స్‌కు ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాలకు చెందిన దాదాపు 90మంది డిప్లొమో విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ప్రతిభ చూపిన 60మంది విద్యార్థులను రూ.2.2.లక్షల వార్షిక వేతనంతో కూడిన డిప్లొమో ఇంజినీరింగ్ ట్రైనీ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఆ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి అభినందించారు.

ఎస్వీయూలో నేటి నుంచి ఆఫ్‌డే సెషన్

తిరుపతి సిటీ: ఎస్వీయూ వర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలలకు బుధవారం నుంచి మార్నింగ్ సెషన్ తరగతులు నిర్వహించాలని రిజిస్ట్రార్ ఓ మహ్మద్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఆరోగ్య సంక్షేమ శాఖ సూచనల మేరకు ఉష్ణోగ్రతల పెరుగుదల తీవ్రతను దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి 1.30గంటల వరకు కళాశాలలు పని చేస్తాయని తెలియజేశారు. ఈ మేరకు ఎస్వీయూ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలకు ఆదేశాలు జారీ చేశామని, కళాశాల యాజమాన్యాలు నిబంధనలు తప్పక పాటించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

నేడు శ్రీకోదండరాముని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో బుధవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో ఈ నెల 5 నుంచి 13వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టడం ఆనవాయితీ. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పై కప్పు, పూజా సామగ్రి వంటి వస్తువులను నీటితో శుభ్రం చేసిన తర్వాత నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచ్చిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.

ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థిగా అంజయ్య



మాట్లాడుతున్న ఆర్‌పీఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు పి.అంజయ్య

తిరుపతి కల్చరల్: ఇండియా కూటమి సంపూర్ణ మద్దతుతో తిరుపతి నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు పి.అంజయ్య ప్రకటించారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. దశాబ్దాల కాలంగా సామాజిక న్యాయం కోసం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక ప్రజా ఉద్యమాలను నడిపించిన తనను తిరుపతి ఎంపీ అభ్యర్థిత్వానికి ఇండియా కూటమి సమ్మతించిందని తెలిపారు. ఇండియా కూటమిలో ఉన్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను కలిసి తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశామన్నారు. కవి గొడుగు చింత గోవిందయ్య, ఆర్‌పీఐ జిల్లా అధ్యక్షుడు ఏ.సుబ్రమణ్యం మేకల బాబు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని మంగళవారం తెలంగాణ ఎంపీ బి.లింగయ్య యాదవ్, తెలంగాణ మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి, తెలంగాణ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే అజెండా

- యువతను ఆదరిస్తే శరవేగంగా అభివృద్ధి
- యువతకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేలా ఐటీ కంపెనీలను తీసుకొస్తా
- రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించండి
- ఆత్మీయ సమావేశాల్లో భూమన అభినయ్‌రెడ్డి



తిరుపతి 1, 50వ డివిజన్ల నాయకులు, ప్రజలు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి



తిరుపతి 26వ డివిజన్‌లోని మొబైల్ షాపు యజమానుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: రానున్న ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే ప్రజా క్షేమం, అభివృద్ధే అజెండాగా పని చేస్తానని, యువతను ఆదరిస్తే శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. తాను డిప్యూటీ మేయర్‌గా ఉండి తిరుపతి రాజకీయ చరిత్రలోనే ఎవ్వరూ చేయలేని విధంగా అన్ని విధాలా అభివృద్ధి చేశానని సగర్వంగా చెప్పారు. 1, 50వ వార్డులలో స్థానిక నాయకులతో, ఎంఆర్‌పల్లిలో మహిళలతో, 26వ వార్డులో మొబైల్‌షాపు యజమానులతో మంగళవారం భూమన అభినయ్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. యువతరానికి వన్నె తెచ్చేలా తిరుపతి అభివృద్ధిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న యువనేత అభినయ్‌రెడ్డి అంటూ ఆయా వార్డులలోని ప్రజలు మహిళలు మద్దతుగా ఉంటామని ముక్తకంఠంతో చెప్పారు. గత ఏ ప్రభుత్వంలోనూ తిరుపతి అభివృద్ధిని పట్టించుకున్న నాయకుడేలేడన్నారు. ఈ సందర్భంగా భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యువకుడైన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడంతోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. జగనన్న సహకారంతోనే తిరుపతి నగరాన్ని రూ.1700 కోట్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దగలిగామని చెప్పారు. తిరుపతిలో చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లకుండా ఐటీ కంపెనీలను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. తిరుపతి నగర ప్రజలు సినీగ్లామర్‌కు ఆకర్షితులు కాకుండా తిరుపతి అభివృద్ధిని ఆకాంక్షించి తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభినయ్ రెడ్డి కోరారు. సీఎంగా జగనన్న అధికారంలోకి వచ్చాక అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గతంలో ఏ ప్రభుత్వంలోనూ జరగలేదన్నారు. తిరుపతిలో తాను చేసినంతగా అభివృద్ధి గతంలో ఎవ్వరైనా చేశారని ప్రశ్నించారు. యువత తలచుకుంటే ఏదైనా సాధించగలమన్న నమ్మకాన్ని తాను నిలబెట్టానని సగర్వంగా చెప్పారు. తిరుపతి జిల్లాలోనే కాదు, రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా తిరుపతిని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. తిరుపతిలో నిర్మించిన 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లు నగర రూపురేఖలే మార్చేశాయన్నారు. రాష్ట్రంలో జగనన్న, తిరుపతిలో తనను ఆశీర్వదించాలని కోరారు. నాలుగున్నరేళ్లల్లో జగనన్న చేసిన మంచి చూశారని, తిరిగి అధికారంలోకి వస్తే మరింత మేలు చేస్తారని చెప్పారు. తిరుపతి నగరాన్ని కూడా పరిశుభ్రమైన నగరంగా, క్రైం ఫ్రీ సిటీగా కూడా మారుస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశాల్లో కార్పొరేటర్లు ఆదం రాధాకృష్ణారెడ్డి, బోకం అనీల్‌కుమార్, పార్టీ నాయకులు పాముల రమేష్‌రెడ్డి, ఉదయ్‌వంశీ, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నగరం మారిందిరా రమణా...

- **రాఘవ:** అరే రమణా... నేను మూడేళ్ల తర్వాత యూఎస్ నుంచి తిరుపతికి వచ్చాను. తిరుపతి అభివృద్ధిని చూసి ఆశ్చర్యమేసింది. 70ఏళ్లుగా ఇరుకు సందులు, ఎటు చూసినా ట్రాఫిక్ సమస్య టౌన్‌లో తిరగాలంటే నరకం కనబడేది. రెండేళ్లలోనే నగర రూపురేఖలు మారిపోయాయి. ఇదెలాలా సాధ్యమైందబ్బా...
- **రమణ:** ఎమ్మెల్యే కరుణాకరరెడ్డోళ్ల అబ్బాయ్ అభినయ్ ప్లాన్ ఇదంతా... డిప్యూటీ మేయరయ్యాడుగా... ఎన్నికైన నాటి నుంచి రోడ్లేయడం మీద పడ్డాడు. నగర రూపురేఖలు మార్చాలనే దృఢ సంకల్పంతో ప్రతి గల్లీని జల్లెడ పట్టాడు. కూడళ్లు అందంగా ఆహ్లాదకరంగా తయారు చేశాడు. ప్రజలతో మమేకమవుతూ నగరాభివృద్ధిపై పెద్దలు, మేధావులు, ప్రతి పక్షపార్టీలు, వామ పక్షాలతో ఎన్నోసార్లు చర్చలు జరిపినాడు. అందరి ఆమోదంతో నగరాన్నే మార్చేశాడు.
- **రాఘవ:** బాలజీ కాలనీ, ఎంఆర్‌పల్లి, లీలామహల్, లక్ష్మీపురం, బస్టాండ్, రేణిగుంట రోడ్డు కూడళ్లు, ఎన్నో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కొర్లగుంట మెయిన్ రోడ్డు, ఫ్రీలెఫ్టులు, నగర సుందరీకరణ చూసి మా ఫ్యామిలీ అంతా ఆశ్చర్యపోతోంది.
- **రమణ:** సుదీర్ఘ కాలం తర్వాతా తిరుపతిని చూసే ప్రతి ఒక్కరూ ఇదేమాట అంటున్నారు.
- **రాఘవ:** డిప్యూటీ మేయర్‌గానే ఇంత అభివృద్ధి జరిగితే ఎమ్మెల్యే అయితే బాంబే, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ మహానగరాల సరసన తిరుపతి చేరుతుందంటావా...!
- **రమణ:** అవును రాఘవా... అభినయ్ తిరుపతిలోనే పుట్టి పెరగడం, ఇక్కడే విద్యనభ్యసించడంతో స్థానికుడిగా అతనికి ప్రతి గల్లీపైనా అవగాహన ఉంది. చిన్న వయస్సులో ఎంతో మేధోశక్తితో 70ఏళ్లుగా పరిష్కారం కాని పనులు పరిష్కరించి ప్రశంసలందుకుంటున్నారు.
- **రాఘవ:** తిరుపతి అసెంబ్లీకి ప్రతిపక్షాల తరపున స్థానికేతరుడికి టికెట్ ఇచ్చారని తెలిసింది. అయనకు కనీసం తిరుపతిలో ప్రధాన కూడళ్లపై అవగాహన లేదంట. ప్రజలు ఎలా ఓటు వేస్తారంటావు...!
- **రమణ:** చిత్తూరు నుంచి వలస వచ్చారు. ప్రజలు విశ్వసించరు. అభివృద్ధికే పట్టం కడతారు.

– తిరుపతి సిటీ

వేడుకగా మహా కుంభాభిషేక మహోత్సవం



కలశ స్థాపన, అంకురార్పణ చేపడుతున్న వేద పండితులు

తిరుపతి కల్చరల్: ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వెలిసిన శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ జీర్ణోద్ధరణ, పునఃప్రతిష్ఠ మహా కుంభాభిషేక మహోత్సవం మంగళవారం చేపట్టిన అంకురార్పణతో వేడుకగా ప్రారంభమైంది. శోభకృత్ నామ సంవత్సరం, ఫాల్గుణ మాసం, బహుళ దశమి గురువారం శ్రవణా నక్షత్రయుక్త వృషభ లగ్న శుభ పుష్కరాంశం రోజైన గురువారం ఉదయం 9.10 గంటలకు అమ్మవారి ఆలయంలో దేవతా యంత్రక, విగ్రహ , శిఖర కలశ స్థాపన, పునః ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

ఇందులో భాగంగా తొలి రోజైన మంగళవారం ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో ప్రత్యేక పూజలు చేపట్టారు, వేది పండితుల వేద మంత్రోచ్ఛారణ నడుమ గణపతి హోమం, కలశ స్థాపన, వాస్తు హోమం వంటి హోమ పూజలను చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు అంకురార్పణతో పాటు రాత్రి జలాధివాసం క్రతువును పూర్తి చేశారు. రెండో రోజు బుధవారం ఉదయం 10 గంటలకు పంచగవ్య అధివాసం, బింబశుద్ధి, సాయంత్రం 4గంటలకు ధాన్యాధివాసము, 5 గంటలకు పుష్పాధివాసం, గంటలకు శయ్యాధివాసం వంటి పూజా క్రతువులను వేద పండితులు చేపట్టనున్నారు. గ్రూపు ఆలయాల ఈవో కె.మమత, ఆలయ కమిటీ చైర్మన్ బాబు యాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్మశానం భూమి ఆక్రమణకు యత్నం

తిరుపతి రూరల్: రూరల్ మండలం కేసీపేట గ్రామానికి చెందిన హిందూ శ్మశాన వాటికను ఆక్రమించేందుకు కబ్జారాయుళ్లు తెగబడ్డారు. మంగళవారం శ్మశాన వాటిక ప్రహరీ గోడను జేసీబీతో కూల్చి వేశారు. శ్మశానం ఆక్రమణకు తెగబడిన కబ్జారాయుళ్లపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాలని తిరుపతి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలి



పరిశీలిస్తున్న కలెక్టర్ జీ.లక్ష్మీశ తదితర అధికారులు

తిరుపతి అర్బన్: స్ట్రాంగ్ రూంకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. మంగళవారం శ్రీవెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం ప్రాంగణంలో చంద్రగిరి నియోజకవర్గం సంబంధించిన ఈవీఎంలను భద్రపరచే స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. అందులో లోక్‌సభ, శాసనసభకు సంబంధించిన ఈవీఎంలను భద్రపరచు గదులకు సంబంధించి ఈఆర్‌ఓ నిశాంత్‌రెడ్డికి పలు సూచనలు చేశారు. భద్రత పరమైన అంశాలతో సహా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, చంద్రగిరి తహసీల్దార్ మారుతి, చిన్నగొట్టిగల్లు నాగరాజు, ఎర్రావారిపాలెం బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

భాషాభివృద్ధికి కృషి అభినందనీయం



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న స్విమ్స్ డైరెక్టర్ వెంగమ్మ

తిరుపతి సిటీ: సంస్కృత భాషాభివృద్ధికి జాతీయ సంస్కృత వర్సిటీ నిర్విరామ కృషి అభినందనీయమని స్విమ్స్ మాజీ డైరెక్టర్, వీసీ డాక్టర్ వెంగమ్మ కొనియాడారు. మంగళవారం సంస్కృత వర్సిటీలో జరిగిన కళాశాల వార్షికోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి, ప్రసంగించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవడానికి విద్యార్థి దశ కీలకమైనదన్నారు. సంస్కృతం అన్ని భాషలకు తల్లిలాంటిదని, దశాబ్దాలుగా వర్సిటీ పలు రకాల కార్యక్రమాలతో భాషను విశ్వవ్యాప్తం చేసేందుకు కృషి చేయడం సంతోషకరమన్నారు. అంచలంచలుగా ఎదుగుతూ విద్యాపీఠం జాతీయ విశ్వవిద్యాలయంగా ఏర్పడిందన్నారు. వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న అధికారులు, అధ్యాపకులను ఆమె అభినందించారు. అనంతరం క్విజ్, క్రీడ, సాంస్కృతిక పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీసీ జీఎస్‌ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ రమాశ్రీ, పలు విభాగాలకు చెందిన డి.దక్షిణామూర్తి శర్మ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటు



ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న అదితి సింగ్

తిరుపతి తుడా: తిరుపతి నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన అన్ని మౌలిక వసతుల ఏర్పాట్లను వేగవంతం చేయాలని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై మంగళవారం మధ్యాహ్నం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల్లోకి వృద్ధులు, దివ్యాంగులు వెళ్లేందుకు ర్యాంప్ ఏర్పాటు చేయాలని, ఏర్పాట్లు పక్కగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డీఈలు విజయకుమార్‌రెడ్డి, సంజయ్ కుమార్, మహేష్, తేజస్విని, రాజు, శ్రావణి తదితరులు ఉన్నారు.

నీటిని పొదుపుగా వాడండి

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగర ప్రజలు నీటి వనరుల్ని పొదుపుగా వాడాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అవసరం మేరకు నీటి వినియోగం జరపాలని, నీటి వృథా ఎట్టి పరిస్థితుల్లో చేయవద్దని ఆమె ప్రజలను కోరారు. కల్యాణి డ్యామ్ తెలుగు గంగ ద్వారా మరో నాలుగు నెలలపాటు నీటి సరఫరా చేయొచ్చునని అన్నారు. అలానే 388 పవర్ బోర్లు, 226 చేతి పంపుల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైతే కండలేరు జలాశయం నుంచి తెలుగు గంగ కాలువకు పంపింగ్ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు నీటి పొదుపు పాటించాచాలని ఆమె కోరారు.

‘మేమంతా సిద్ధం’కు సన్నద్ధం

- సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విజయం తథ్యం
- సంక్షేమం, అభివృద్ధి పాలనకు ప్రజాదరణ
- తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- ముఖ్యమంత్రికి భారీగా స్వాగతం పలికేందుకు సన్నద్ధం
- ఆత్మీయ సమావేశంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం



మండల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: ‘మేమంతా సిద్ధం’ కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవుతున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బస్సు యాత్రకు విశేష స్పందన లభిస్తోందని, ఆయన విజయం తథ్యమని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చంద్రగిరిలో పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి పాలనకు మెండుగా ప్రజాదరణ ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విలయతాండవం చేసిన కరోనా మహమ్మారిని రాష్ట్రంలో సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. ఎన్నికల హామీలు అమలు చేసి మాటపై నిలబడిన సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ప్రశంసించారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైద్య ఆరోగ్య కేంద్రం వంటివి అందుబాటులోకి తెచ్చి పాలనను మరింత సులభతరం చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన విద్యను అందించేందుకు పాఠశాలల ఆధునీకరణ, అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక వంటి పథకాలతో విద్యార్థులకు ఉన్నత విద్య దిశగా ప్రోత్సహించారని తెలియజేశారు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడం కోసం ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలను రూ.25 లక్షల వరకు పొడిగించినట్లు తెలిపారు. గడిచిన ఐదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ విజయానికి సోపానమని అభివర్ణించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాలనలో ప్రజలకు మేలు జరిగిందని భావిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే తనయుడిగా తిరుగులేని మెజారిటీ ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు.



హాజరైన వైఎస్సార్ సీపీ నాయకులు

సీఎంకు ఘన స్వాగతం పలుకుదాం..

‘మేమంతా సిద్ధం’ బస్సు యాత్రగా విచ్చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుదామని పార్టీ శ్రేణులకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. 2018 లో చంద్రగిరి నియోజకవర్గంలో పాదయాత్రలో విచ్చేసిన జగనన్నకు ఇచ్చిన స్వాగత వేడుకలను గుర్తు చేశారు. అదే తరహాలో బుధవారం ఉదయం పాకాల మండలం పుదిపట్లబైలు పంచాయతీ పెరుమాళ్లగుడిపల్లి వద్ద చంద్రగిరి నియోజకవర్గంలోకి బస్సు యాత్ర ప్రవేశించనుందని తెలిపారు. ఈ క్రమంలో భారీగా స్వాగతం పలుకుదామని వివరించారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటిజం రుగ్మతలపై అవగాహన కలిగి ఉండాలి



అవగాహన ర్యాలీలో పాల్గొన్న శ్రీహరి

తిరుపతి తుడా: చిన్నపిల్లల్లో వచ్చే ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ రుగ్మతలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి పేర్కొన్నారు. తిరుపతి చిన్నపిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ బాలలు ఆటిజం సమస్యలపై అనేక సవాళ్లను ఎదుర్కొంటారన్నారు. ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉంటే ఆదిలోనే గుర్తించి సమస్యను అధిగమించేందుకు సులభమైన వైద్య మార్గాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు, చిన్న పిల్లల ఆసుపత్రి విభాగాధిపతి డాక్టర్ మనోహర్, ఏఆర్‌ఎంఓ డాక్టర్ హరికృష్ణ, మానసిక విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జునరావు, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కిరీటి, డాక్టర్ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి వైపు ప్రజల చూపు



ఆధ్యాత్మిక నగరంలో గత రెండేళ్లలో శరవేగంగా అభివృద్ధి పనులు జరిగాయి. ఇందులో 26వ డివిజన్‌లో జరిగిన అభివృద్ధి పనులు అన్నీఇన్నీ కావు. ఈ అభివృద్ధిపై హెడ్ పోస్ట్‌ఆఫీస్ రోడ్డులో స్థానిక యువత ఘనంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సహకారంతో స్థానిక నేతలు ఉదయ్ తాజిన్, వంశీ చేపట్టిన పనులను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ అందరినీ ఆకట్టుకుంటోంది. దీన్ని స్థానికులు ఆసక్తికరంగా తిలకిస్తున్న దృశ్యాలను సాక్షి కెమెరా క్లిక్‌మనిపించింది. – సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

క్లుప్తంగా

నాడు-నేడు రెండో విడత నిధుల విడుదల


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ బాబ్జీ

పాకాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న నాడు-నేడు ఫేజ్-2 రివాల్వింగ్ ఫండ్‌ను ప్రభుత్వం జమ చేసిందని ఎంఈఓ బాబ్జీ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో హెచ్‌ఎంలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు-నేడు రెండో విడత జరగాల్సిన పనులను వెంటనే పూర్తి చేయాలని, పనులకు సంబంధించిన నిధులను ఆయా పాఠశాలల ఖాతాల్లో జమ చేసిందని పేర్కొన్నారు. తరగతి గదికి 4 లైట్లు ఉండేటట్లు చూడాలని, అలాగే తాగునీరుకు ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాఘవేంద్ర, హెచ్‌ఎంలు రఫీ, కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

హుండీని పగలగొట్టిన దుండగులు


ఆలయంలో హుండీని పగలగొట్టిన దుండగులు

పాకాల: గుర్తు తెలియని దుండగులు శ్రీకామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి దేవస్థానంలోని హుండీని పగలగొట్టిన సంఘటన సోమవారం రాత్రి మణిపిరెడ్డి పల్లికి సమీపంలో చోటు చేసుకుంది. మంగళవారం ఆలయ ధర్మకర్త కె.సంపూర్ణంపిళ్లై మాట్లాడుతూ రోజూ మాదిరిగానే ఉదయం 4.30 గంటలకు ఆలయం వద్దకు వెళ్లగా ఆలయం ప్రధాన గేటుకు వేసిన తాళాలు పగలగొట్టి కింద పడేసి ఉన్నారు. అలాగే హుండీ తాళాలు కూడా పగలగొట్టి ఉండడాన్ని గమనించినట్లు పేర్కొన్నారు. ఆలయ హుండీలో సుమారు రూ.10,000 వరకు ఉంటాయని తెలిపారు. అనంతరం ఆలయానికి సమీపంలో నివాసం ఉంటున్న తన కుమారుడికి ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించినట్లు వివరించారు. ఆలయంలో అమర్చిన సీసీ కెమెరాలో 12 గంటల ప్రాంతంలో దుండగులు ఆలయ తాళాలు పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించినట్లు గుర్తించామన్నారు. ఈ విషయమై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి


కవాతు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

రామచంద్రాపురం: ప్రతిఒక్కరూ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని స్థానిక ఎస్‌ఐ చిరంజీవి అన్నారు. మంగళవారం మండలంలోని పరమాల, కొత్తకండ్రిగ కుప్పంబాదూరు, రాయలచెరువుపేట, గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సురేష్, ధన, త్యాగ, రమణ, యోబు, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్మశానం భూమి ఆక్రమణకు యత్నం


కేసీపేట శ్మశాన వాటికలో ప్రహరీ కూల్చివేత

తిరుపతి రూరల్: రూరల్ మండలం కేసీపేట గ్రామానికి చెందిన హిందూ శ్మశాన వాటికను ఆక్రమించేందుకు కబ్జారాయుళ్లు తెగబడ్డారు. మంగళవారం శ్మశాన వాటిక ప్రహరీ గోడను జేసీబీతో కూల్చి వేశారు. శ్మశానం ఆక్రమణకు తెగబడిన కబ్జారాయుళ్లపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని తిరుపతి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేడు శ్రీకోదండరాముని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో బుధవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో ఈ నెల 5 నుంచి 13వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టడం ఆనవాయితీ. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పై కప్పు, పూజా సామగ్రి వంటి వస్తువులను నీటితో శుభ్రం చేసిన తర్వాత నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచ్చిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.

'మేమంతా సిద్ధం'కు సన్నద్ధం


చంద్రగిరి మండల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విజయం తథ్యం
- సంక్షేమం, అభివృద్ధి పాలనకు ప్రజాదరణ
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- ముఖ్యమంత్రికి భారీగా స్వాగతం పలికేందుకు సన్నద్ధం
- ఆత్మీయ సమావేశంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం


సమావేశానికి హాజరైన వైఎస్‌ఆర్ సీపీ నాయకులు

చంద్రగిరి: 'మేమంతా సిద్ధం' కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవుతున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బస్సు యాత్రకు విశేష స్పందన లభిస్తోందని, ఆయన విజయం తథ్యమని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చంద్రగిరిలో పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి పాలనకు మెండుగా ప్రజాదరణ ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విలయతాండవం చేసిన కరోనా మహమ్మారిని రాష్ట్రంలో సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. ఎన్నికల హామీలు అమలు చేసి మాటపై నిలబడిన సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ప్రశంసించారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైద్య ఆరోగ్య కేంద్రం వంటివి అందుబాటులోకి తెచ్చి పాలనను మరింత సులభతరం చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన విద్యను అందించేందుకు పాఠశాలల ఆధునీకరణ, అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక వంటి పథకాలతో విద్యార్థులకు ఉన్నత విద్య దిశగా ప్రోత్సహించారని తెలియజేశారు.

ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడం కోసం ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలను రూ.25 లక్షల వరకు పొడిగించినట్లు తెలిపారు. గడిచిన ఐదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం వైఎస్‌ఆర్ సీపీ విజయానికి సోపానమని అభివర్ణించారు. వైఎస్‌ఆర్ సీపీ ప్రభుత్వంలో, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాలనలో ప్రజలకు మేలు జరిగిందని భావిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే తనయుడిగా తిరుగులేని మెజారిటీ ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు.

సీఎంకు ఘన స్వాగతం పలుకుదాం..

'మేమంతా సిద్ధం' బస్సు యాత్రగా విచ్చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుదామని పార్టీ శ్రేణులకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. 2018 లో చంద్రగిరి నియోజకవర్గంలో పాదయాత్రలో విచ్చేసిన జగనన్నకు ఇచ్చిన స్వాగత వేడుకలను గుర్తు చేశారు. అదే తరహాలో బుధవారం ఉదయం పాకాల మండలం పుదిపట్లబైలు పంచాయతీ పెరుమాళ్లగుడిపల్లి వద్ద చంద్రగిరి నియోజకవర్గంలోకి బస్సు యాత్ర ప్రవేశించనుందని తెలిపారు. ఈ క్రమంలో భారీగా స్వాగతం పలుకుదామని వివరించారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగు వర్గాలకు అండగా సీఎం జగన్

- జన సంక్షేమం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించుకుందాం
- మన ఓటుతో మన ప్రభుత్వాన్ని నిలుపుకుందాం
- మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి మంజుల


అగరాలలో మీతోనే..మీ మోహిత్ కార్యక్రమం నిర్వహిస్తున్న చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి: గడిచిన నాలుగున్నరేళ్లుగా రాజకీయాలకు తావు లేకుండా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మనమందరం అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని చెవిరెడ్డి మంజుల అన్నారు. మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్పంచ్ అగరాల భాస్కర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డిల ఆధ్వర్యంలో ఆమె అగరాల పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు హారతులు పట్టి, గజమాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. పంచాయతీలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆమె ఆత్మీయంగా పలకరించారు. సీఎం వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ అభివృద్ధికి పట్టం కట్టాలంటూ కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పేదల ప్రభుత్వానికి సామాన్య ప్రజలే స్టార్ క్యాంపైనర్లుగా మారుతూ పెద్ద ఎత్తున ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాల్లోని ప్రజలను పలకరిస్తుంటే.. ప్రతి ఒక్కరికి జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అందాయని ఆనందంతో చెబుతున్నారన్నారు.

యువతతో చంద్రగిరి అప్‌డేట్

యువత రాజకీయాల్లో రావాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ప్రకటించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రజలు ఆనందోత్సాహాలు చేసుకుంటున్నారని చెవిరెడ్డి మంజుల తెలిపారు. మూడు తరాల వైఎస్ కుటుంబంతో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఉన్న అనుబంధంతో, చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆయన్ను అత్యధిక మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించారన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రజలే తన కుటుంబంగా భావించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ, పండుగలను సైతం ప్రజలతో జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసి చూపించారన్నారు. ఆయన తనయుడు, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చిన్నతనం నుంచి రాజకీయాలను ప్రత్యక్షంగా చూస్తూ పెరిగాడని, తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ పేద ప్రజలు, బడుగు, బలహీన వర్గాలకు బాసటగా నిలుస్తూ సేవ చేస్తున్నారన్నారు. అభివృద్ధి పనులు చేయడంతోపాటు చేసిన పనులను ప్రతి ఒక్కరికీ తెలియాలనే ఉద్దేశంతో యాప్ రూపంలో అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. చేసిన అభివృద్ధి ఇదీ అని చూపించే మేధోశక్తి కలిగిన నేతగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆదరాభిమానాలను సంపాదించుకున్నారన్నారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఉప సర్పంచ్ సుశీల, నాగేశ్వర్‌రెడ్డి, సంధిపుట్టి బాలకృష్ణ, మహ్మద్ షాహీర్, ఉస్మాన్, రహీం, పురుషోత్తం రెడ్డి, లాలు, కృష్ణారెడ్డి, అక్బర్, సునీల్, బషీర్, హరినాథ ఆచారి, చిరంజీవి రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి మంజుల

నేడు పుష్పయాగానికి అంకురార్పణ

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగానికి బుధవారం సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహించనున్నారు. ఆలయంలో ఫిబ్రవరి 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకులు, అధికార అనధికారులు, భక్తుల కారణంగా తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ యాగం నిర్వహణతో సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా ఏప్రిల్ గురువారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు తదితర పలురకాల పుష్పాలతో స్వామి వారికి అభిషేకం చేస్తారు. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని బుధవారం జరగాల్సిన అష్టోత్తర శతకలశాభిషేకం, గురువారం నిర్వహించాల్సిన తిరుప్పావడ, నిత్య కల్యాణోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.

అమ్మవారి సేవలో అహోబిలం పీఠాధిపతి


ఆలయం వెలుపల అహోబిలం పీఠాధిపతి శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్, జేఈఓ వీరబ్రహ్మం

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని అహోబిలం పీఠాధిపతి శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, ఆలయ అధికారులు పెద్ద మర్యాదతో స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ గోవిందరాజన్, ఏఈఓ రమేష్, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటిజం రుగ్మతలపై అవగాహన


అవగాహన ర్యాలీలో పాల్గొన్న శ్రీహరి

తిరుపతి తుడా: చిన్నపిల్లల్లో వచ్చే ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ రుగ్మతలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి పేర్కొన్నారు. తిరుపతి చిన్నపిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ బాలలు ఆటిజం సమస్యలపై అనేక సవాళ్లను ఎదుర్కొంటారన్నారు. ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉంటే ఆదిలోనే గుర్తించి సమస్యను అధిగమించేందుకు సులభమైన వైద్య మార్గాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు, చిన్నపిల్లల ఆసుపత్రి విభాగాధిపతి డాక్టర్ మనోహర్, ఏఆర్‌ఎంఓ డాక్టర్ హరికృష్ణ, మానసిక విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జునరావు, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కిరీటి, డాక్టర్ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టండి


దామినేడులో మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

- మోహిత్ రెడ్డిని మీ ఇంటి బిడ్డగా ఆదరించండి
- మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి


ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని వృద్ధురాలిని కోరుతున్న చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: నియోజకవర్గంలో కులం, మతం, ప్రాంతం, పార్టీ అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ మంచి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని.. అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. తిరుచానూరు పంచాయతీ సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో దామినేడు వద్ద మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ స్వాగతం లభించింది. కష్టాల్లో ఉన్న వారికి మంచి చేయడం మాత్రమే తెలిసిన మోహిత్‌రెడ్డిని మీ ఇంటి బిడ్డగా ఆదరించాలని కోరారు. గత ఐదేళ్లుగా చేసిన అభివృద్ధి పనులు, అందించిన సంక్షేమ పథకాలను ప్రతి గడపలో వివరించారు. సంక్షేమ సారథి జగనన్నకు సీఎంగా మరోసారి అవకాశం ఇస్తే పేదల జీవితాలు ఆర్థికంగా బాగు పడతాయన్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో చెవిరెడ్డి బిడ్డ మోహిత్‌రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు వీలుంటుందని వివరించారు. ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా అందరికంటే ముందుగా వచ్చి ఆదుకునే గొప్ప గుణం కలిగిన వ్యక్తిగా మోహిత్‌రెడ్డి ప్రజలందరి హృదయాలలో చోటు దక్కించుకుంటారన్న నమ్మకం తనకుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అతి పెద్ద మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, శ్రీపరాశరేశ్వర స్వామివారి ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి, శంకర్, మునీంద్ర, లోకేష్ రెడ్డి, వాసు, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మి, వైఎస్‌ఆర్ సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అభివృద్ధిని వివరిస్తూ, ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలంటూ అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి


మంగళ హారతులు పడుతున్న స్థానిక మహిళలు

మోహిత్ అన్నయ్యను ఆశీర్వదించండి


గ్రామస్తులకు కరపత్రాన్ని అందిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

రామచంద్రాపురం: రానున్న ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని ఆర్సీపురం ఎస్సీకాలనీ, లోకమాతాపురం గ్రామాలలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇదే సంక్షేమం మరలా కావాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్‌ఆర్ సీపీ నాయకులు భానుకుమార్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, వేణునాథరెడ్డి, సెల్వకుమారి, దాము, యశ్వంత్, కవిత, వార్డు మెంబర్లు బాబురెడ్డి, చంద్ర, వెంకటేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

మోహిత్‌రెడ్డి గెలుపు తథ్యం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి

భాకరాపేట: చంద్రగిరిలో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలుపు తథ్యమని మాజీ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భాకరాపేటలో వైఎస్‌ఆర్ సీపీ నాయకులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి కుటుంబం కరోనా సమయంలో అందించిన సేవలను ప్రజలు మరిచి పోలేరన్నారు. నిత్యావసర వస్తువులు, మందులు, ఆనందయ్య మందు, వారపు సంతల్లో అన్నదానం అన్ని రంగాల్లో ఉన్న ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిందన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యే చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాల్లో తలకోన జలపాతం నీటిని చెరువులకు మళ్లిస్తే తాగునీరు, సాగునీరు వసతి మెరుగు పడుతుందన్నారు. ఈ విషయంపై తాను ఎమ్మెల్సీగా శాసన మండలిలో కూడా చర్చించినట్లు గుర్తు చేశారు. మోహిత్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత దాదాపు 450 చెరువుల్లో నీరు నింపేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. సర్పంచ్ సాకిరి భూపాల్, పార్టీ నాయకులు బుగ్గారెడ్డి విశ్వనాద్‌రెడ్డి, రఘునాథరెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలి


పరిశీలిస్తున్న కలెక్టర్ జి.లక్ష్మీశ తదితర అధికారులు

తిరుపతి అర్బన్: స్ట్రాంగ్ రూంకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. మంగళవారం శ్రీవెంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయం ప్రాంగణంలో చంద్రగిరి నియోజకవర్గం సంబంధించిన ఈవీఎంలను భద్రపరచే స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. అందులో లోక్‌సభ, శాసనసభకు సంబంధించిన ఈవీఎంలను భద్రపరచు గదులకు సంబంధించి ఈఆర్‌ఓ నిశాంత్‌రెడ్డికి పలు సూచనలు చేశారు. భద్రత పరమైన అంశాలతో సహా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, చంద్రగిరి తహసీల్దార్ మారుతి, చిన్నగొట్టిగల్లు నాగరాజు, ఎర్రావారిపాలెం బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.